మెదక్ మున్సిపాలిటీ : మున్సిపల్ కార్యాలంలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న కలెక్టర్ రాజర్షిషా,మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్

నార్సింగిలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ సబిత, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, డాక్టర్ రవికుమార్ తదితరులు

మనోహరాబాద్ : లింగారెడ్డిపేటలో పోలియో చుక్కలు వేస్తున్న సిబ్బంది

చుక్కల మందుతో

జిల్లావ్యాప్తంగా పల్స్ పోలియో

చక్కని జీవితం

- ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలి
- కలెక్టర్ రాజర్షిషా
- జిల్లాలో 20 పీహెచ్‌సీలు, 157 సబ్ హెల్త్ సెంటర్లలో 457 ప్రత్యేక పోలియో కేంద్రాలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 3: ఐదేండ్ల లోపు పిల్లలకు చుక్కల మందు వేయిస్తే పోలియోను నివారించవచ్చని కలెక్టర్ రాజర్షి షా సూచించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పల్స్ పోలియో కేంద్రంలో జిల్లా వైద్యాధికారి చందునాయక్, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్‌తో కలిసి చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ కార్యక్రమంతో జిల్లాలో పోలియో చుక్కలు వేస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐదేండ్లలోపు 75 వేల మంది చిన్నారులకు పోలియో చుక్కల మందు వేసేందుకు నెల రోజులుగా మండల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల్లో టాస్క్‌ఫోర్స్ సమావేశాలు నిర్వహించామన్నారు. జిల్లాలోని 20 పీహెచ్‌సీ, 157 సబ్ హెల్త్ సెంటర్లలో 457 ప్రత్యేక పోలియో కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 46రూట్లలో 20 మొబైల్ టీమ్స్, 20 ట్రాన్సిట్ పాయింట్స్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. ప్రతి పోలియో కేంద్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది, స్త్రీ శిశు సంక్షేమ శాఖలకు చెందిన నలుగురు సిబ్బందితో టీకాలు వేయించినట్లు తెలిపారు. పోలియో చుక్కలు వేయించనివారికి సోమ, మంగళ వారాల్లో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికీ వెళ్లి చిన్నారులకు వేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీఐవో మాఘురి, మెడికల్ అధికారి రఘువరన్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలియో చుక్కలు వేయించాలి

ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కల మందు వేయించాలని మెదక్ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్ పిలుపునిచ్చారు. మున్సిపల్ కార్యాలయంలో చిన్నారులకు వైద్యారోగ్య సిబ్బందితో కలిసి పోలియో చుక్కలు వేశారు. పట్టణంలోని ఆయా వారుల్లో కౌన్సిలర్లు చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు.

మెదక్ మండలంలోని వివిధ గ్రామాల్లో మండల వైద్యాధికారి డాక్టర్ వినయ్‌సుశీల్ చిన్నారులకు పోలియో మందు వేశారు.

పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రామాయంపేట మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్, ఎంపీపీ భిక్షపతి, మున్సిపల్ కమిషనర్ దేవేందర్, డి.ధర్మారం పీహెచ్‌సీ డాక్టర్ హరిప్రియ అన్నారు. రామాయంపేట ఉమ్మడి మండలంలో 4వేలకుపైగా చిన్నారులకు చుక్కల మందు వేశారు. చేగుంట, నార్సింగి మండలాల్లో ఎంపీపీలు శ్రీనివాస్, సబిత, జడ్పీటీసీ కృష్ణారెడ్డి, వైస్‌ఎంపీపీ సుజాత, బీఆర్ఎస్ నేత రంగయ్యగారి రాజిరెడ్డి చిన్నారులకు పోలియో చుక్కల మందు వేశారు. చేగుంట, నార్సింగి మండలాల్లో 2654 మంది చిన్నారులకు పోలియో మందు వేస్తామని పీహెచ్‌సీ వైద్యులు అనిల్‌కుమార్, రవికుమార్ తెలిపారు. నిజాంపేట పంచాయతీ ఆవరణలో ఎంపీటీసీ లహరి చిన్నారులకు పోలియో చుక్క మందు వేశారు.

గ్రామగ్రామాన పోలియో చుక్కలు

నర్సాపూర్ మున్సిపాలిటీతోపాటు మండలంలో పల్స్ పోలియో కొనసాగింది. నర్సాపూర్‌లో మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, 2వ వార్డులో కౌన్సిలర్ లతారమేశ్‌యాదవ్, రెడ్డిపల్లిలో మాజీ ఉపసర్పంచ్ అశోక్‌గౌడ్ చిన్నారులకు పోలియో చుక్కలు వేశారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కొల్చారం ఎంపీపీ మంజుల, మెడికల్ ఆఫీసర్ రమేశ్ అన్నారు. ఎనగండ్లలో ఎంపీపీ మంజుల, కొల్చారంలో మెడికల్ ఆఫీసర్ రమేశ్ పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. గ్రామాల్లో రంగంపేట మెడికల్ ఆఫీసర్ హర్షిత పల్స్‌పోలియో పర్యవేక్షించారు. చిలిపిచెడ్ మండలకేంద్రంలో ఎంపీపీ వినోదా దుర్గారెడ్డి పిల్లలకు పోలియో చుక్కలు వేశారు. ఐదేండ్లలోపు ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలని వెల్దుర్తి ప్రభుత్వ దవాఖాన వైద్యురాలు డాక్టర్ సౌజన్య అన్నారు. చిలిపిచెడ్ మండలంలో 4,047 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేశామన్నారు.

నర్సాపూర్ పట్టణంలో పోలియో చుక్కలు వేస్తున్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్

చేగుంటలో చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీటీసీ వెంకటలక్ష్మి, డాక్టర్ అనిల్‌కుమార్ తదితరులు

నిజాంపేటలో చిన్నారికి పోలియో చుక్కలు వేస్తున్న ఎంపీటీసీ లహరి కిష్టారెడ్డి

చిలిపిచెడ్ : చండూర్ పల్స్‌పోలియో చుక్కలు వేస్తున్న సర్పంచ్ ఏఎన్ఎం పద్మ, అంగన్‌వాడీ టీచర్ యాదమ్మ, ఆశవర్కర్ యాదమ్మ

కొల్చారంలో పోలియో చుక్కల మందు వేస్తున్న మెడికల్ ఆఫీసర్ రమేశ్

రామాయంపేటలో పోలియో చుక్కలు వేస్తున్న డాక్టర్ హరిప్రియ, మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

టీచర్లకు ఉద్యోగోన్నతులు కల్పించాలి

- 'తపస్' రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి సురేశ్

సమావేశంలో మాట్లాడుతున్న తపస్ రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హన్మంతరావు

రామాయంపేట, మార్చి 3: ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతులు కల్పించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కానుగంటి హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి నవాత్ సురేశ్ డిమాండ్ చేశారు. రామాయంపేటలోని వివేకానంద ఆవాస విద్యాలయంలో ఆదివారం తపస్ రాష్ట్ర కార్యవర్గ స మావేశం నిర్వహించారు. సమావేశానికి అన్ని జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు, రాష్ట్ర కమిటీ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను గాలికొదిలేసిందన్నారు. ఇంతవరకు ప్రమోషన్లు, బదిలీలు అసలే లేవన్నారు. వెంటనే బదిలీలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. ఉపాధ్యాయుల సర్వీస్ ఆధారంగా అర్హత ఉన్న టీచర్లుగా పనిచేస్తన్న వారికి జూనియర్ లెక్చరర్, డైట్ లెక్చరర్లుగా ప్రమోషన్లు కల్పించాలన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు పర్మినెంట్ విద్యాధికారులు లేరని వెంటనే నియమించాలన్నారు. సమావేశంలో సహధ్యక్షులు ఐలేని నరేందర్‌రావు, ఉష, వెంకటరావు, విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సాపూర్ లయన్స్‌క్లబ్‌కు అవార్డులు

అవార్డులను అందుకుంటున్న నర్సాపూర్ లయన్స్ క్లబ్ సభ్యులు

నర్సాపూర్, మార్చి 3: హైదరాబాద్‌లో నిర్వహించిన రీసన్ కాన్ఫరెన్స్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ నర్సాపూర్ స్నేహబంధు సేవా కార్యక్రమాలకు అవార్డుల పంట పండింది. పర్మినెంట్ ప్రాజెక్ట్, కంటి దవాఖాన, కుట్టుమిషన్, కంటి ఆపరేషన్లు నిర్వహిస్తున్నందున క్లబ్బుకు 15 అవార్డులు వచ్చాయని, లయన్స్ క్లబ్ రీజన్ చైర్మన్ పుల్లారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో మాజీ గవర్నర్ టి.రామకృష్ణరెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటనర్సింగరావు, రాఘవేందర్ రావు, ప్రెసిడెంట్ అశోక్‌కుమార్, సెక్రటరీ శ్రీకాంత్, ట్రెజరర్ జైపాల్, మాజీ ప్రెసిడెంట్ బుచ్చేశ్‌యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కిష్టయ్య పాల్గొన్నట్లు తెలిపారు.

ఉత్తమ అధ్యాపకుడిగా భీమా

ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు అందుకుంటున్న ప్రొఫెసర్ డాక్టర్ భీమా

నర్సాపూర్, మార్చి 3 : నర్సాపూర్ పట్టణంలోని బీవీఆర్ఐటీ కళాశాలకు చెందిన డాక్టర్ కె.భీమా ఉత్తమ అధ్యాపకుడి అవార్డు అందుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెడికల్, ఇంజినీరింగ్ రీసెర్చ్ సొసైటీ (ఏఐఎంఈఆర్) నిర్వహించిన జాతీయ స్థాయి పురస్కారాల్లో బీవీఆర్ఐటీ కళాశాల సీఎస్‌బీఎస్ ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ భీమకు విద్యార్థి మెంటర్‌షిప్, అభివృద్ధి విభాగంలో ఉత్తమ అధ్యాపకుడిగా భీమాకు అవార్డును అందజేశారు. బీవీఆర్ఐటీ కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు భీమాను అభినందించారు.

మనోహరాబాద్‌లో బోనాల జాతర



జాతరలో ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిని సన్మానిస్తున్న నాయకులు

మనోహరాబాద్, మార్చి 3: మనోహరాబాద్‌లోని మహంకాళి, పోలేరమ్మ, గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మాజీ సర్పంచ్ మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి మెదక్ జడ్పీ చైర్‌పర్సన్ హేమలతాశేఖర్‌గౌడ్, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. జాతరలో ఎంపీపీ పురం నవనీతారవి ముదిరాజ్, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, ఎంపీటీసీ లతావెంకట్‌గౌడ్, ఉప సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రేణుకుమార్, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, తూంకుంట నర్సారెడ్డి, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహిపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మెట్టు బాలకృష్ణారెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు పాల్గొన్నారు.

శేరీలలో ఘనంగా బండ్ల ఊరేగింపు

వెల్దుర్తి, మార్చి 3: వెల్దుర్తి పంచాయతీ శేరీల గ్రామంలో మల్లన్న జాతర ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా బండ్ల ఊరేగింపు నిర్వహించారు. రంగురంగుల చీరలు, దేవుళ్ల చిత్రపటాలు, మామిడి, వేపకొమ్మ తోరణాలతో అందంగా అలంకరించిన ఎండ్లతోపాటు ట్రాక్టర్లను డప్పుచప్పుళ్లు, డోలు వాయిద్యాల నడుమ, పటాకులు కాల్చుతూ, యువకుల కేరింతల మధ్య ఘనంగా ఊరేగించారు. మేకపొట్టేళ్లతో ఏర్పాటు చేసిన ఫలహారం బండి అందరిని ఆకట్టుకున్నది. ఉత్సవాల్లో భాగంగా నేడు అగ్నిగుండాలు, బోనాల ఊరేగింపు, మల్లన్న కల్యాణం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఉత్సవాలకు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి హాజరుకానున్నారని తెలిపారు.

మంబోజిపల్లి మల్లన్నకు ప్రత్యేక పూజలు

మల్లికార్జున స్వామికి పట్నం వేసి పూజలు చేస్తున్న భక్తులు

మెదక్ రూరల్, మార్చి 3: మండలంలోని మంబోజిపల్లిలోని కొయ్యగుట్ట మల్లికార్జున స్వామి ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. బోనాలు, ఒడిబియ్యం, గంగరేగు చెట్టు వద్ద పట్నం వేసి బోనం వండి నైవేద్యం సమర్పించారు. అనంతరం భక్తుల అన్నదానం చేశారు. కార్యక్రమంలో పూజారి మల్లన్న, ఒగ్గు కళాకారులు పాల్గొన్నారు.

రామాయంపేట మండలం ప్రగతి ధర్మారానికి చెందిన వధువుకు మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ సభ్యులు ఆదివారం పుస్తెమట్టెలు అందజేశారు. - రామాయంపేట రూరల్, మార్చి 3

సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలి

కొల్చారం, మార్చి 3: సార్వత్రిక విద్యను సద్వినియోగం చేసుకోవాలని ఓపెన్ స్కూల్ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి పిలుపునిచ్చారు. మండలంలోని రంగంపేట ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న ఓపెన్ తరగతులను ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి అభ్యాసకుడు తరగతులకు తప్పక హాజరై, ఉపాధ్యాయుల సూచనలు పాటించి, సందేహాలను నివృత్తి చేసుకోవాలని ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో ఓపెన్ స్కూల్ ఇన్‌చార్జి ర్యావ శ్రీధర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నరేశ్‌చారి, వీరేశం పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ప్రవేశాల గడువు పెంపు

రామాయంపేట, మార్చి 3 : తెలంగాణ మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షల గడువును ప్రభుత్వం పెంచింది. ఆరు నుంచి పదో తరగతి వరకు ఉన్న ఖాళీలను భర్తీ చేయడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దరఖాస్తు గడువు తేదీని ఈ నెల 11వరకు పెంచింది. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఏప్రిల్ 7న అర్హత ప్రవేశ పరీక్ష ఉంటుంది.

రుణమాఫీ అమలు చేయాలి

రామాయంపేట రూరల్, మార్చి 3 : కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని వెంటనే అమలు చేయాలని బీఆర్ఎస్ ఎస్టీ సెల్ నాయకుడు ప్రసాద్‌నాయక్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పంటలు ఎండిపోయే దశకు చేరాయన్నారు. కొంతమంది రైతులకు నేటికీ రైతుబంధు పడలేదన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తున్నదన్నారు.

నేడు యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 3: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో నేడు జిల్లా కేంద్రంలోని టీఎస్జీవో భవన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షురాలు విజయలక్ష్మి, కవిత ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ ఏడీ విజయలక్ష్మి, మెదక్ ఆర్డీవో రమాదేవి, కౌన్సిలర్ వనజ తదితరులు హాజరవుతారని పేర్కొన్నారు.

పేదకుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ అండ



బాధిత కుటుంబీకులకు ఎల్వోసీని అందజేస్తున్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి

- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి

చిలిపిచేడ్/ వెల్దుర్తి, మార్చి 3: పేద కుటుంబాలకు చెందిన వారి వైద్యానికి సీఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తున్నదని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. ఎల్‌వోసీని హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. చిలిపిచేడ్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు వడ్ల రవీందర్ తీవ్ర అనారోగ్యానికి గురయ్యాడు. చికిత్స నిమిత్తం అవసరమైన నిధులను అందించి అదుకోవాలని ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశాడు. దీంతో ఎమ్మెల్యే సునీతారెడ్డి గ్రామానికి చెందిన నాయకులు దుర్గారెడ్డి, హన్మంత్ ద్వారా రూ.లక్ష ఎల్‌వోసీని అందజేశారు. కార్యక్రమంలో సోమక్కపేట పీఏసీఎస్ డైరెక్టర్ గంగాధర్, అనిల్ పాల్గొన్నారు.

పెళ్లికి హాజరైన ఎమ్మెల్యే

మెదక్ ఏఎంసీ మాజీ ఉపాధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కృష్ణాగౌడ్ సోదరుడు వెంకట్‌గౌడ్ కుమార్తె వివాహం వెల్దుర్తిలోని ఓ ప్రైవేటు ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే సునీతారెడ్డి హాజరై వధువరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్, జడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, నాయకులు నర్సింలు, సంజీవ్ గౌడ్, రమేశ్‌గుప్తా, నాయకులు ఉన్నారు.

భక్తులతో కిటకిటలాడిన మెదక్ చర్చి

భక్తులను ఆశీర్వదిస్తున్న ప్రేసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 3: భక్తులతో మెదక్ చర్చి కిటకిటలాడింది. ఆదివారం సుదూర ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు రావడంతో చర్చి లోపలి ప్రాంగణం కిక్కిరిసింది. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జరిగిన ప్రార్థనల్లో భక్తులు యేసయ్యకు మొక్కులు సమర్పించుకున్నారు. ప్రార్థనల్లో భక్తులనుద్దేశించి చర్చి ప్రెసిబేటరీ ఇన్‌చార్జి శాంతయ్య దైవ సందేశం వినిపించారు. అనంతరం పాస్టర్లు భక్తులను ఆశీర్వదించారు. ప్రార్థనల్లో చర్చి కమిటీ సభ్యులు సంపత్, సువన్‌డగ్గస్, సందీప్, జాన్సన్, నోబుల్‌సన్ పాల్గొన్నారు.

ప్రార్థనల్లో పాల్గొన్న భక్తులు

ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి

చేగుంటలోని వాసవీమాత ఆలయంలో ఉపాసకుడు విద్యామనోహరశర్మ ఆధ్వర్యంలో సరస్వతి హోమం నిర్వహిస్తున్న తొడుపునూరి నగేశ్‌గుప్తా దంపతులు

- సరస్వతి ఉపాసకుడు విద్యామనోహరశర్మ

చేగుంట, మార్చి3: సన్మార్గంలో నడిచిన వారికే భగవంతుడి కరుణా కటాక్షలు ఉంటాయని సరస్వతి ఉపాసకుడు విద్యామనోహరశర్మ అన్నారు. చేగుంటలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయంలో 488వ సరస్వతీ హోమాన్ని తొడుపునూరి నగేశ్‌గుప్తా దంపతులు ఆదివారం నిర్వహించారు. హోమం, పూర్ణాహుతి, సరస్వతీమాత ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అనుగ్రహ భాషణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు, అన్నప్రసాదం వితరణ చేశారు. కార్యక్రమంలో షుగర్‌కేర్ ఇండస్ట్రీ మాజీ డిప్యూటీ కమిషనర్ తీగల భూంలింగం గౌడ్, దుబ్బాక కాంగ్రెస్ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, నార్సింగి జడ్పీటీసీ బాణపురం కృష్ణారెడ్డి, చేగుంట ఎంపీటీసీ వెంకటలక్ష్మీర ఘురాములు, చేగుంట ఆర్యవైశ్య సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

50 బైకులు సీజ్

తూప్రాన్, మార్చి 3: సరైన పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలను ఆదివారం తూప్రాన్ పోలీసులు సీజ్ చేశారు. తూప్రాన్ బస్టాండ్ వద్ద ఎస్సై శివానందం, సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. తనిఖీలో సరైన పత్రాలు లేని 50 బైక్‌లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వాహనదారులు రోడ్డు నియమాలు పాటించాలన్నారు.

నల్లపోచమ్మ బోనాలు

మెదక్ మున్సిపాలిటీ, మార్చి 3: పట్టణంలో నల్లపోచమ్మ బోనాలను ఆదివారం నిర్వహించారు. విధుల్లో మహిళలు బోనాలు ఎత్తుకుని రాందాస్ చౌరస్తా, పాత బస్టాండ్, గోల్కొండ వీధుల మీదుగా ఆటోనగర్‌లోని నల్లపోచమ్మ ఆలయానికి చేరుకుని గ్రామదేవతలు గట్టమ్మ, బోరంచమ్మ, ముత్యాలమ్మకు సమర్పించారు. ఉత్సవాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, కౌన్సిలర్ లక్ష్మీనారాయణగౌడ్, మాజీ కౌన్సిలర్లు ముత్యంగౌడ్, రమేశ్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు కృష్ణాగౌడ్, సురేందర్‌గౌడ్, ఆంజనేయులుగౌడ్, ప్రవీణ్‌గౌడ్, అరవింద్‌గౌడ్, వెంకట్‌గౌడ్, నాగరాజుగౌడ్ పాల్గొన్నారు.

సజావుగా గురుకుల పరీక్ష

విద్యార్థితో అధికారులు బాలకృష్ణ, నాగరాజు

మెదక్‌రూరల్, మార్చి 3: మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలల్లో 6, 7, 8వ తరగతుల్లో బ్యాక్‌లాగ్ సీట్ల ప్రవేశ పరీక్ష ఆదివారం సజావుగా ముగిసింది. మంబోజిపల్లిలోని గీతా ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రాన్ని రూట్ ఆఫీసర్ బాలకృష్ణ, జాయింట్ కస్టోడియన్ నాగరాజు పర్యవేక్షించారు.

మన్ననూర్‌లో అన్నదానం

పాపన్నపేట, మార్చి 3: పాపన్నపేట మండలం మల్లంపేట, టేక్మాల్ మండలంలోని ఎలకుర్తి గ్రామాల్లోని శ్రీశైలం సమీపంలోని మన్ననూరు ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద ఆదివారం అన్నదానం నిర్వహించారు. అన్నదానంలో పాపన్నపేట ఎంపీపీ చందనాప్రశాంత్‌రెడ్డి, స్థానిక నాయకులు మచ్చేందర్, శ్రావణ్‌రెడ్డి, కిరణ్, ఆదర్శ్ తదితరులు పాల్గొన్నారు.